# సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష

- ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా కేసీఆర్ పాలన
- బీఆర్ఎస్‌ను మరోసారి ఆశీర్వదించాలి
- భారీ మెజార్టీ కోసం కార్యకర్తలు పని చేయాలి
- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



కార్యకర్తలు, నాయకులను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

ఖానాపురం, సెప్టెంబర్ 30: ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలే ప్రజలకు శ్రీరామరక్షని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. నర్సంపేటలోని క్యాంపు కార్యాలయంలో మండలంలోని మనుబోతుల గడ్డ నుంచి వివిధ పార్టీలకు చెందిన 50 మంది పెద్ది సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పెద్ది మాట్లాడుతూ తనను ఒకసారి ఎమ్మెల్యేగా గెలిపించినందుకే నర్సంపేట నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానన్నారు. పాకాలకు గోదావరి జలాలు, నర్సంపేటకు వైద్య కళాశాల మంజూరు చేయించినట్లు గుర్తుచేశారు. ప్రతి తండాకు బీటీరోడ్డు సౌకర్యం కల్పించినట్లు వెల్లడించారు. మరొకసారి ప్రజలు ఆశీర్వదిస్తే నర్సంపేట డివిజన్‌ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతానని హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన వారిలో రవికుమార్, ఐలోని, కొమురెల్లి, శ్రీను, రాములు, రాకేశ్, రమేశ్, అశోక్, రామ్మూర్తి, రవితోపాటు మరో 50 మంది ఉన్నారు.

### సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

మండలంలోని బుధరావుపేటకు చెందిన విద్యాసాగర్‌రావు ఇటీవల అనారోగ్యానికి గురై ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందాడు. ఈ మేరకు ఆయనకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ. 1.50 లక్షలు మంజూరయ్యారు. ఈ మేరకు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చేతులమీదుగా విద్యాసాగర్‌రావు చెక్కు అందుకున్నాడు. కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామీ నాయక్, ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటనర్సయ్య, సర్పంచ్ సోమయ్య, మండల కోఆప్షన్ సభ్యుడు మస్తాన్, సొసైటీ డైరెక్టర్ ఆబోత్ అశోక్, బాలు, సిద్ధి సత్యనారాయణ పాల్గొన్నారు.



మానస పిల్లలను పరామర్శిస్తున్న జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న

## 'హెల్పర్ కుటుంబానికి అండగా ఉంటాం'

నర్సంపేటరూరల్/నల్లబెల్లి, సెప్టెంబర్ 30: మిషన్ భగీరథ హెల్పర్ బండి మానస కుటుంబానికి అండగా ఉంటామని జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న అన్నారు. శనివారం సాయంత్రం ఆమె మహేశ్వరం గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మానస ఇద్దరు పిల్లల చదువు బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పొలుగుల సంజీవరెడ్డి తల్లి కమలమ్మ ఇటీవల మృతి చెందగా, ఆ కుటుంబాన్ని పెద్ది స్వప్న పరామర్శించారు. ఆమె వెంట ఎంపీపీ మోతె కళావతి, నాయకులు పిన్నింటి దేవేందర్‌రెడ్డి, చేరాల గోవర్ధన్, మచ్చిక రాజు గౌడ్ ఉన్నారు. అలాగే, నల్లబెల్లి మండలంలోని మూడుచెక్కలపల్లెలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ భూతం వీరయ్య తల్లి భద్రమ్మ మృతి చెందగా, పెద్ది స్వప్న గ్రామానికి చేరుకొని భద్రమ్మ అంతిమయాత్రలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి పాల్గొన్నారు.

## మోకుదెబ్బ కమిటీలు ఏకగ్రీవం

ఖానాపురం/నల్లబెల్లి, సెప్టెంబర్ 30: ఖానాపురంలో శనివారం మోకుదెబ్బ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేశ్‌గౌడ్ తెలిపారు. అధ్యక్షుడిగా మేర్గు గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా రంగు కుమార్, ఉపాధ్యక్షులుగా మక్కా వెంకన్న, ఆకుల ఉపేందర్, నెరేళ్ల విష్ణు, సహాయ కార్యదర్శులుగా బొమ్మగాని నవీన్, బంధారపు శ్రీను, గుడిసె సూరయ్య, శొంఠి లక్ష్మణ్, కోశాధికారిగా గుండ్లపెల్లి సదానందం, అధికార ప్రతినిధిగా మంజూల సంజీవ, గౌరవ సలహాదారులుగా మాచర్ల కొమ్మాలు, కార్యవర్గ సభ్యులుగా మనోహర్, సదానందం, రమేశ్ ఎన్నికయ్యారు. అలాగే, నల్లబెల్లి మండలంలోని మేడెపల్లి, రాంపూర్ జంట గ్రామాల గీత పారిశ్రామిక సహకారం సంఘం నూతన అధ్యక్షుడిగా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు చింతనూరి సూర్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా అంబాల రాజు, ప్రధాన కార్యదర్శిగా గాదగోని సదానందం, కోశాధికారిగా పెరుమాండ్ల రాములు, సభ్యులు సట్ల ఎల్లాగౌడ్, పెరుమాండ్ల బాబు, బొడిగె కుమారస్వామి, తాళ్లపల్లి, సుదర్శన్, పూజారి రవి, సభ్యులుగా కట్టెకోళ్ల సోమన్న, పెరుమాండ్ల బసువయ్య, వెంకన్న, అక్కపెల్లి రమేశ్, బొడిగె రాములు ఎన్నికయ్యారు.



మాట్లాడుతున్న జడ్జి శిరీష

## చట్టాలపై అవగాహన అవసరం

నర్సంపేట, సెప్టెంబర్ 30: చట్టాలపై ఒక్కరికీ అవగాహన అవసరమని నర్సంపేట కోర్టు జూనియర్ సివిల్ జడ్జి శిరీష అన్నారు. నర్సంపేటలోని తాలూకా లీగల్ అథారిటీ ఆధ్వర్యంలో శనివారం చట్టాలపై అవగాహన సదస్సును జూనియర్ కళాశాల, వల్లభ్‌నగర్‌లోని సోషల్ వెల్ఫేర్ గురుకులంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరూ చట్ట పరిధిలో ఉండాలన్నారు. పిల్లలను పనుల్లో పెట్టుకుంటే శిక్షార్హులన్నారు. బడీడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలన్నారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్, స్కూల్ ప్రిన్సిపాల్ రాంబాబు, నర్సంపేట సీఐ ఎస్.రవికుమార్, ఎస్సై రవికుమార్ పాల్గొన్నారు.

## ఎమ్మార్సీ కార్యాలయంలో చోరీ

ఖానాపురం, సెప్టెంబర్ 30: మండలకేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో చోరీ జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. కార్యాలయ సిబ్బంది రోజూ సాయంత్రం విధులు ముగించుకొని తాళం వేసి ఇంటికి వెళ్తుంటారు. అయితే, ఎమ్మార్సీ కార్యాలయంలో బుక్స్ స్టోర్‌రూం ఉంది. ఆ గదిని సిబ్బంది అవసరమైనప్పుడు మాత్రమే తెరుస్తారు. ఈ క్రమంలో శుక్రవారం సిబ్బంది స్టోర్‌రూమ్‌ను తెరువగా, కిటికీ రాడ్‌లు తొలగించి ఉన్నాయి. అందులోని ఫ్యాన్, ఇన్వర్టర్ బ్యాటరీ చోరీకి గురైనట్లు గుర్తించారు. వాటి విలువ రూ. 20 వేలు ఉంటుందని పేర్కొన్నారు. కాగా, రాత్రి వేళల్లో ఎమ్మార్సీ కార్యాలయ ఆవరణలో కొందరు యువకులు గంజాయి, మద్యం తాగుతూ ఉంటారని, వారే దొంగతనం చేసి ఉంటారని స్థానికులు అనుమానిస్తున్నారు.

### దాతల సహకారాన్ని వినియోగించుకోవాలి

దుగ్గొండి, సెప్టెంబర్ 30: విద్యార్థులు దాతల సహకారాన్ని వినియోగించుకోవాలని దుగ్గొండి జడ్పీహెచ్ఎస్ కాంప్లెక్స్ హెచ్ఎం రామస్వామి అన్నారు. దేశాయిపల్లి ప్రభుత్వ పాఠశాలలో గ్రామానికి చెందిన సీఆర్పీఎఫ్ జవాన్ కొత్తపల్లి రాము సహకారంతో విద్యార్థులకు రూ. 40 వేల విలువైన స్కూల్ బ్యాగులు, షూ, టై, బెల్టులు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం ముత్తినేని శ్రీనివాస్, పరుపాటి సుధాకర్‌రెడ్డి, రవికిరణ్, శ్రీధర్, శ్రీను, జయరామరాజు, మురళీధర్, అనంతయ్య, జ్యోతీ రవీందర్, లక్ష్మణ్, తరుణ్ పాల్గొన్నారు.



బ్యాగులు, నోట్‌బుక్స్ అందజేస్తున్న రామస్వామి, రాము

## దళిత బాంధవుడు.. ముఖ్యమంత్రి కేసీఆర్



నినాదాలు చేస్తున్న కోతి విష్ణు, నాయకులు

చెన్నారావుపేట, సెప్టెంబర్ 30: దళిత బాంధవుడు సీఎం కేసీఆర్ అని మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కోతి విష్ణు అన్నారు. లింగగిరిలో శనివారం మాలమహానాడు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల అభివృద్ధి కోసం దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దళితబంధు పథకంలో ఒక్కో కుటుంబానికి రూ. 10 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందేస్తూ వారి అభివృద్ధికి చేయూతనిస్తున్నారని కొనియాడారు. అలాగే, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి నియోజకవర్గంలోని దళితుల అభివృద్ధి కోసం నిస్వార్థంగా పని చేస్తున్నారన్నారు. ఆయనకు దళితుల తరఫున రుణపడి ఉంటామన్నారు. దళితులపై ప్రేమ ఉంటే దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో దళితబంధు పథకాన్ని అమలు చేయాలని బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాల మహానాడు చెన్నారావుపేట అధ్యక్షుడు కడగండ్ల యాకయ్య, కనుకుల శ్రీను, సాంబయ్య, వేణు, సంపత్, నర్సయ్య పాల్గొన్నారు.

## 'గృహలక్ష్మి'ని లబ్ధిదారులు వినియోగించుకోవాలి



చంద్రయ్యపల్లిలో ఇంటి నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

నర్సంపేటరూరల్, సెప్టెంబర్ 30: పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశట్టిన గృహలక్ష్మి పథకాన్ని లబ్ధిదారులు వినియోగించుకోవాలని నర్సంపేట మండలం చంద్రయ్యపల్లి సర్పంచ్ బరిగెల లావణ్య, ఎంపీటీసీ పెద్ది శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. గ్రామంలో శనివారం లబ్ధిదారుల ఇంటి నిర్మాణ పనులను కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు జర్పుల వీరన్న, ఉపాధ్యక్షుడు బరిగెల నవీన్, ప్రధాన కార్యదర్శి మామిడి ఐలయ్య, 1వ వార్డు సభ్యుడు ఉప్పుల రాజు, మాజీ సర్పంచ్ సముద్రాల సమ్మయ్య, మాజీ ఎంపీటీసీ సునీత-రాజు, నాయకులు పెద్ది తిరుపతిరెడ్డి, బరిగెల కిశోర్‌కుమార్, వీ తిరుపతిరెడ్డి, అజారొద్దీన్, చిట్టి రమ, రాజాలు, తారమ్మ, లక్ష్మయ్య, బషీర్ పాల్గొన్నారు. అలాగే, దుగ్గొండి మండలం రాజ్యాతండాలో లబ్ధిదారుల ఇంటి నిర్మాణ పనులను సర్పంచ్ బానోత్ రవీందర్‌నాయక్ ముగ్గులు పోసి ప్రారంభించారు. కార్యక్రమంలో కే శ్రీనివాస్‌రెడ్డి, బీ రజినీకర్‌రెడ్డి, బీ రవీందర్‌నాయక్, కాలె రవి, బానోత్ రాజేందర్, బానోత్ వీరభద్రం, పూల్‌సింగ్, నరసింహ, రమేశ్‌నాయక్, పీరయ్య పాల్గొన్నారు.

### గాంధీజీని ఆదర్శంగా తీసుకోవాలి

నర్సంపేట, సెప్టెంబర్ 30: గాంధీజీని ఆదర్శంగా తీసుకోవాలని పోస్టల్ ఇన్‌స్పెక్టర్ రమేశ్ అన్నారు. నర్సంపేటలో స్వాతంత్ర్య సమరయోధులు, పోస్టల్ ఉద్యోగులు, విద్యార్థులతో కలిసి శనివారం అమృత కలశయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సెంటర్ నుంచి అమరవీరుల స్తూపం వరకు అమృత కలశయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయులంతా కులమతాలకతీతంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో స్వాతంత్ర్య సమరయోధులు పెండెం రాజమౌళి, నర్సంపేట పోస్టుమాస్టర్ దార్ల రాజేందర్, పోస్టల్ అసిస్టెంట్లు సురేశ్, అనిల్, నల్ల మనోహర్‌రెడ్డి, వడ్లకొండ సాంబయ్య, కోదాటి వీరస్వామి, దొంతి రాజిరెడ్డి, మల్లయ్య, రాంబాబు, జగన్మోహన్‌రెడ్డి, పోస్టల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే, తపాలా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అమృత కలశ యాత్రను ఖిలావరంగల్‌లో ముఖ్య అతిథిగా స్వాతంత్ర్య సమరయోధుడు కత్తెరశాల కొమురయ్య హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో తపాలా శాఖ పర్యవేక్షకుడు ఎం నరసింహస్వామి, ఎన్‌వైకేఎస్ కోఆర్డినేటర్ అన్వేశ్, ఏఎస్పీ హెచ్క్యూ వరప్రసాద్ పాల్గొన్నారు.




నర్సంపేట: ర్యాలీ నిర్వహిస్తున్న పోస్టల్ ఉద్యోగులు, విద్యార్థులు



శంకుస్థాపన చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

## పెద్ది కృషితో కమ్యూనిటీ హాళ్ల మంజూరు

నర్సంపేట, సెప్టెంబర్ 30: ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కృషితో పట్టణంలో కమ్యూనిటీ హాళ్లు మంజూరైనట్లు నర్సంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజిని అన్నారు. పట్టణంలో సివిల్ కాంట్రాక్ట్ అసోసియేషన్‌కు మంజూరైన కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను శనివారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని కుల, వృత్తిదారుల సంఘాలకు భవనాలు మంజూరు చేశారన్నారు. నిధులు కేటాయించినందుకు పెద్దికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాయిడి రవీందర్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడు దాసరి నర్సింహారెడ్డి, అధ్యక్షుడు రుద్రారపు పైడయ్య, ప్రధాన కార్యదర్శి రాయరాకుల సారంగం, కోశాధికారి హరిదాస్యం వాసు, ఉపాధ్యక్షుడు మండల శ్రీనివాస్, ముఖ్య సలహాదారుడు కేతిరి వీరారెడ్డి, సహాయ కార్యదర్శి బైరి తిరుపతిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ సంపంగి సాలయ్య, సంకినేని వెంకటేశ్వర్‌రావు, సంకినేని హనుమంతరావు, ఓర్సు వెంకన్న, అనంతగిరి రవి పాల్గొన్నారు.

## డెంగీ జ్వరంతో మహిళ మృతి



దేవేంద్ర(ఫైల్)

నర్సంపేట రూరల్, సెప్టెంబర్ 30: డెంగీ జ్వరంతో మహిళ మృతి చెందిన ఘటన నాగుర్లపల్లిలో శనివారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన గంగాడి దేవేంద్ర(35)కు జ్వరం రాగా స్థానికంగా వైద్యం చేయించారు. తర్వాత నర్సంపేటలోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు. అక్కడి వైద్యుల సూచన మేరకు ఆమెను వరంగల్‌లోని ఎంజీఎం దవాఖానకు తీసుకెళ్తుండగా మృతి చెందింది. దేవేంద్రకు భర్త దేవేందర్‌రెడ్డి, కుమారుడు ఉన్నారు.